
వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు

ఘనంగా ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కూతురి రిసెప్షన్

మడికొండ, ఆగస్టు 24 : మడికొండలోని రెడ్డి కన్వెన్షన్‌లో శనివారం ఎస్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్ సంతోశ్‌రెడ్డి ప్రథమ కుమార్తె సంజన-గౌతమ్ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఎస్ఆర్‌విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, వ్యాపారవేత్తలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

వివాహ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఆగస్టు 24: ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు చినమడూరుకు చెందిన గొడు గు సుజాత- మల్లికార్జున్ దంపతుల కుమారుడు నవీన్- శ్రీనిజ వివాహం శనివారం జరిగింది. వివాహ వేడుకల కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందర రాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఎడమ నర్సింహారెడ్డి, వంగ వెంకటేశ్వర్లు, మేడ సోమనర్సయ్య, జనగామ పరశురాములు, బత్తిని వెంకటేశ్వర్లు, బాషిపాక సోమయ్య, చినమడూరు గ్రామ అధ్యక్షుడు జనగామ సంతోష్ ఉన్నారు

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి బాల్దే పుష్పలత, భర్త: బాల్దే శ్రీనివాస్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించు కొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖా లు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్-రిజిస్ట్రారు జనగామ వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ జనగామ, మండల పరిషత్ జనగామ, జనగామ పట్టణము, జనగామ మున్సిపాలిటీ పరిధిలో గల దాని సర్వే నెం.298/9/8 మిం.లే., ప్లాట్ నెం. 16గా గల దాని విస్తీర్ణం: 100.00 చ.గ.లు దీనికి సరియగు 83.60 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: సిహెచ్. మహేందర్ గారి ప్లాటు నెం. 17, పడమర: ఎం. శిరీష గారి ప్లాటు నెం. 15, ఉత్తరం: 20 ఫీట్ల వెడల్పు రోడ్డు, దక్షిణం: కేమిడి అయిలయ్య గారి ప్లాటు నెం.7.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

27న ఎక్సైజ్ ఆఫీస్‌లో వాహనాల వేలం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 27న వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 23 వాహనాలకు వేలం వేస్తామని వెల్లడించారు. రోడ్ వారంటీ ఉన్న 15 వాహనాలు, 8 స్క్రాప్ వాహనాలను వేలం వేస్తున్నామని తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనాలని ఆయన సూచించారు.

మాధాపురం పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

హన్మంతాపూర్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఫతేపూర్‌లో పాఠశాలలో చిన్నారులతో టీచర్లు

సర్కారు స్కూళ్లలో కృష్ణాష్టమి వేడుకలు

- **పీఎస్, యూపీఎస్‌లో సంబురాలు**
- **చిన్నికృష్ణుడి వేషధారణలో ప్రదర్శనలు**

జనగామ, (నమస్తే తెలంగాణ), దేవరుప్పుల/నర్మెట/ స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు/బచ్చన్నపేట, ఆగస్టు 24: 'గోపుల కృష్ణా.. గోపాల కృష్ణా.. మాయలు చాలయ్యా.. మా కన్నులలో దీపాలు వెలిగే పండుగ తేవయ్యా.. ' అని గీతాలు ఆలపిస్తూ శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలను శనివారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. దేవరుప్పుల మండలం మాధాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నల్ల లలిత నేతృత్వంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు పాటలు పాడుతూ అలరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులు సైతం ప్రదర్శనలిచ్చారు. దేవరుప్పుల పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు గోలి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు విజయ, రజిత పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంతోపాటు హన్మంతాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. కృష్ణుడు, గోపికల వేషాధారణలలో విద్యార్థులు ఉట్టికొట్టి సంబురాలు జరుపుకున్నారు. నృత్య ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీ ఆశాలత, సీఆర్పీ రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు మమత, సంధ్య, పాల్గొన్నారు.

చాగల్ జడ్పీ హైస్కూల్‌లో ఉట్టి కొడుతున్న విద్యార్థిని

స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్లు జడ్పీ హైస్కూల్, తాటికొండ మేధాస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శనలిచ్చారు. ఉట్టి కొట్టి వేడుకలు జరుపుకున్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను రాధా కృష్ణులుగా అలంకరించి మురిసిపోయారు. చిల్పూ రు మండలం ఫతేపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యా యురా లు అంజనీదేవి చిన్నారులతో నృత్య ప్రదర్శన చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఫాతిమారాణి, ఉపాధ్యాయులు రమేశ్, స్వర్ణలత, అంజని, స్వర్ణలత పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోనిసెయింట్ మే రిస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంతో ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ పీఆర్వో రంగరాజు ప్రసాద్, ప్రమీల, రాజిరెడ్డి, నర్మద పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్లలోని బిషప్‌తుమ్మబాల ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం వై బాల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు.

ఎన్ఏఎస్‌లో జిల్లా ప్రథమ స్థానంలో నిలపాలి : డీఈవో

జనగామ చౌరస్తా, ఆగస్టు 24 : నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్)లోజిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని డీఈవో కే రాము అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఏఎస్ 2021 సర్వే డేటా ఆధారంగా 3, 6, 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపర్చేలా ప్రణాళికలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా గత విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ, లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచే ప్రయత్నం జరుగుతున్నదని పేర్కొన్నారు. 2024 నవంబర్ 19న జాతీయ స్థాయిలో 3, 6, 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రగతిని మదింపు చేపట్టినట్లు తెలిపారు.

ఎల్ ఆర్ఎస్‌పై అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌పాషా

రఘునాథపల్లి, ఆగస్టు 24: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌పాషా అన్నారు. మండల కేంద్రంతో పాటు నిడిగొండలో సర్వే నంబర్ల ఆధారంగా స్థలాల రెగ్యులరైజేషన్‌ను ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా పరిశీలించారు. భూములు , ప్రధాన రహదారి విస్తీర్ణం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని ఖిలాషాపురంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత స్టాక్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు వంద శాతం ఉత్తీర్ణత ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఎదగాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరుతేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యుగేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న షేక్‌రిజ్వాన్‌పాషా

లబ్ధిదారులకు నెలలోనే 'కల్యాణలక్ష్మి' చెక్కులు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చెక్కులందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నెలలోగా చెక్కులు అందజేస్తామని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్‌లో లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 91 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.91 లక్షల 10 వేల 556, సీఎంఆర్ఎఫ్‌లో 36 మందికి రూ.7 లక్షల 43 వేల 500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా పేద ప్రజలకు నష్టం లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల దవాఖానతోపాటు తగిన సిబ్బంది, నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, డిగ్రీ కళాశాలకు సీఎంకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, రజాక్ యాదవ్, గుర్రం రాజు, తోట వెంకన్న, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, పోశాల కృష్ణ, గట్టు రమేశ్, చిగురు సరిత పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో తహసీల్దార్ సర్వసతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో కల్యాణలక్ష్మి పథకంలో 79 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఎంపీవో మధుసూదనాచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నాయకులు ఎడ్లవెల్లి మల్లారెడ్డి, పొన్నం శ్రీనివాస్, షకీల్, పసుల వెంకటశ్, మాజీ సర్పంచ్‌లు తాళ్లపల్లి సమ్మయ్య, కర్నెకంటి స్వప్నావెంకటేశ్, ఎదునూరి రవీందర్, రూప్లానాయక్, మాజీ ఎంపీటీసీలు పాశం శిరీష-సురేశ్‌కుమార్, తాళ్లపల్లి సంపత్‌కుమార్, తాళ్లపల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలు షురూ..

జనగామ చౌరస్తా, ఆగస్టు 24 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామా యాడి ప్రత్యేక పూజలతోపాటు తీజ్ ఉత్సవాలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. బంజారా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం నుంచి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, బంజారా ఐక్య వేదిక జనగామ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బంజారా యువతులు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో తీజ్ ఉత్సవాల్లో పాల్గొంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం తీజ్ ఆరంభం, బోరడీ తీజ్, సంస్కృతి, సంప్రదాయాలు ఆవిష్కరించేలా ఆటపాటలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

తీజ్ ఉత్సవాలను ప్రారంభించిన బంజారాలు

పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి విక్రమ్

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

జనగామ రూరల్, ఆగస్టు 24 : మండలంలోని శామీర్‌పేట మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మోటార్ వెహికిల్ చట్టంపై వివరించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి, కోఆర్డినేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24 : ఎన్‌సీసీ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌తోపాటు ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యముంటుందని ఎన్‌సీసీ తెలంగాణ పదో బెటాలియన్ కమాండెంట్ కల్నల్ సెంథిల్ రామదురై అన్నారు. శనివారం మండలంలోని చాగల్లు జడ్పీ హైస్కూల్‌లోని ఎన్‌సీసీ యూనిట్‌ను ఆయన సందర్శించారు. జిల్లాలో రెండు ఎన్‌సీసీ గ్రూపులు ఉండగా వీటిలో ఒకటి చాగల్లు ఒకటన్నారు. పోటీలో ఇక్కడి ఎన్‌సీసీ కేడెట్స్ రాణిస్తున్నందుకు ఆయన అభినందించారు. ఉపాధ్యాయుల ప్రో త్సాహాన్ని ప్రశంసించారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక ల క్ష్యాలను పెట్టుకుని వాటిని సాధించేందుకు కృషి చే యాలని కేడెట్స్‌కు సూచించారు. జనవరి 26 పెరేడ్‌లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొమురయ్య, మాజీ ఎన్‌సీసీ ఆఫీసర్ కొల్లూరు ప్రకాశం, సీవోలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొమురయ్య, మాజీ ఎన్‌సీసీ ఆఫీసర్ కే ప్రకాశం, అంజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, రంజిత్‌కుమార్, విజయకుమారి, వెంకటేశ్, లలితకుమారి, దేవేందర్ కౌర్ పాల్గొన్నారు.

చాగల్ జడ్పీ హైస్కూల్ ఎన్‌సీసీ కేడెట్స్‌తో సెంథిల్‌రామదురై

అణగారిన వర్గాలను చైతన్యపర్చిన గద్దర్

ఓయూ ప్రొఫెసర్ ఖాసీం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఖాసీం

పాలకుర్తి రూరల్, ఆగస్టు 24: అణగారిన వర్గాలకు తన పాట, మాటతో అండగా నిలిచిన ఉద్యమ కెరటం ప్రజాయుద్ధనౌక గద్దర్ అని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది ఖాసీం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రజాయుద్ధనౌక గద్దర్, జర్నలిస్టు జహీర్ ఆలీఖాన్ మృతికి నివాళిగా అమరుల స్తూపానికి నివాళులర్పించారు, అనంతరం సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో గద్దర్ ఏడాది యాది సభను గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు గద్దర్ నాయకత్వం వహించారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తన పాట, మాటతో ప్రజలను చైతన్యపర్చారని గుర్తు చేశారు. పాలకుర్తి ప్రాంతం అన్యాయాలు దోపిడీపై తిరుగుబాటు చేసిన పోరుగడ్డ అన్నారు. నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ గొప్ప యోధురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాల నిర్మూలన వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి నరేశ్, చిట్యాల ఐలమ్మ వారసుడు, మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజా, చక్రాల రఘు, జర్నలిస్టులు లక్ష్మీనారాయణ, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో ఉచిత వైద్య శిబిరం

జఫర్‌గఢ్ ఆగస్టు 24 : మండలంలోని సాగరంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్లు డెంగ్యూ, మలేరియా నిర్ధారణకు రోగుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. వైద్య పరీక్షల్లో అవసరమైన వారికి మందులు అందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాజమౌళి మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈగలు, దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చందర్ ఏఎన్ఎం శ్రీలత, ఆశవర్కర్లు యాకమ్మ, శిరోమణి పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజమౌళి

పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్యకు సన్మానం

గడ్డం సమ్మయ్య దంపతులను సన్మానిస్తున్న డీపీఆర్వో శ్రీనివాస్

జనగామ చౌరస్తా, ఆగస్టు 24 : ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లోని పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో డీపీఆర్వో కలవల శ్రీనివాస్‌రావు ఘనంగా సత్కరించారు. డీపీఆర్వో మాట్లాడుతూ చిందు యక్షగానం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో గడ్డం సమ్మయ్య కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్వో దివ్య, సిబ్బంది సంపత్, రేణుక, లక్ష్మీనారాయణ, కొమురమ్మ, నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శౌర్య యాత్రను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, ఆగస్టు 24 : ప్రజానాట్య మండలి వచ్చే నెల 9వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల యాది శౌర్యయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రకాశ్ మాట్లాడుతూ నిజాం రజాకార్లు, భూస్వాముల దోపిడీ, ఆగడాలను అమరవీరులు దొడ్డి కొమురయ్య, చిట్యాల ఐలమ్మ వంటి నేతలు ఎదరించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్రి అహల్య, బూడిద గోపి, బొట్ల శ్రీనివాస్, ఎండీ అజారుద్దీన్, పందిళ్ల కల్యాణి, శ్రావణ్, మణి, వరలక్ష్మి, మల్లేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీటీ ఫణికిశోర్

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

బచ్చన్నపేట, ఆగస్టు 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని డీటీ ఫణికిశోర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు జాబితాలో తప్పొప్పులను సరి చేయాలన్నారు. ఇంటి నంబర్, ఓటరు ఫొటో ఉండేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటరు జాబితాను సక్రమంగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు మున్వర్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్సై

దేవరుప్పుల, ఆగస్టు 24: గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన వ్యాపారులతో మాట్లాడారు. త్వరగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లేఖలు అందించారు. రహదారుల పక్కనున్న దుకాణాల్లో, తాళాలు వేసిన ఇళ్లలో చోరీలు జరుగుతున్నాయని, సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగలను పట్టుకోవడం ఇబ్బందిగా ఉందన్నారు. గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధతో కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అనుమానితులను గుర్తించచ్చని ఎస్సై తెలిపారు. దీనికి పంచాయతీ అధికారులు ముందుకు రావాలని సూచించారు.

పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ

నర్మెట, ఆగస్టు 24: మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన బైరగోని రాజు రూ.5 వేల విలువైన మూడు టేబుళ్లు విరాళంగా శనివారం అందించారు. పాఠశాలకు తన వంతుగా చేయూతనివ్వడంపై రాజును ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ అంజనేయులు, ఉపాధ్యాయులు దామోదర్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

హన్మంతాపూర్‌లో వివాహిత అదృశ్యం

స్వాతి (ఫైల్)

నర్మెట, ఆగస్టు 24 : భర్త కాశీకి వెళ్లొచ్చేసరికి భార్య అదృశ్యమైన ఘటన మండలంలోని హన్మంతాపూర్‌లో వెలుగు చూసింది. ఎస్సై నైనాల నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మంతాపూర్‌కు చెందిన ఇరుగు నరేశ్‌కు 2018లో స్వాతితో వివాహం జరిగింది. గత నెల 19న నరేశ్ కాశీకి వెళ్లి ఇంటికి 23వ తేదీన ఇంటికొచ్చాడు. ఈ క్రమంలో భార్య కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్వాతి ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న ఆర్య వైశ్య సంఘం సభ్యులు

భక్తులకు ఆర్యవైశ్య సంఘం అన్నదానం

జఫర్‌గఢ్, ఆగస్టు 24 : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు, శ్రావణమాసం సందర్భంగా వేల్పుగొండ లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతియేటా శ్రావణమాసంలో నాలుగు వారాలు భక్తులకు అన్నదానం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రావ, నాగరాజు, రాజన్న, సోమేశ్వర్ పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

మృతుల కుటుంబాలకు రాజయ్య పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 24 : మండలంలోని మీదికొండలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పసుల నరేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎలబోయిన నర్సయ్య యాదవ్ మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. డెంగ్యూతో చికిత్స పొందుతున్న మాజీ ఉప సర్పంచ్ పొ